www.stuap.org

# సందేహాలు - సమాధానాలు

నిర్వహణ : శ్రీ సి. రమేష్, e.mail : ramesh1762@gmail.com

**శ్రీ కె. హరికిరణ్, గుడ్లవల్లేరు, కృష్ణాజిల్లా**

సందే : **నేను మే 2008లో ఆర్.డి.ఒ.గారి ఆదేశాల మేరకు 'ఫోటో ఓటరు లిస్టు' రివిజన్ డ్యూటీ చేసి, వేసవి సెలవులు వాడుకోవడం నుండి నివారింపబడ్డాను. నాకు అదనపు 'ఎరన్డ్ లీవ్' మంజూరవుతాయా? జి.ఒ. నెంబరు తెలపండి.**

సమా : జి.ఒ.ఎం.ఎస్. నెం. 151 విద్య (సర్వీసులు-VI) డిపార్టుమెంటు, తేది 14-11-2000 మరియు జి.ఒ.ఎం.ఎస్.నెం. 174 విద్య తేది 19-12-2000 ప్రకారం, ఉపాధ్యాయులు ఓటరు లిస్టు తయారీ మొదలగు విధులను వేసవి సెలవులలో నిర్వహిస్తే అందుకు బదులుగా విధి నిర్వహించిన రోజులకు నైష్పత్తికంగా అదనపు ఎరన్డ్ లీవులు వారి సెలవు ఖాతాలో జమ అవుతాయి. ఉదా : 10 రోజులు పనిచేస్తే 6 అదనపు ఇ.ఎల్. జమ అవుతాయి. (ఈ జి.ఒ.లు ఎస్.టి.యు. డైరీ-2002 అనుబంధం పేజీ 89లో ప్రచురితమైనాయి. లెక్కింపు సూత్రం కోసం డిశంబరు 2008 నెల వాణి 32వ పేజీ వ్యాసం చూడగలరు.)

**శ్రీ పి. త్రిమూర్తి రాజు; సిద్ధాంతం, ప.గో. జిల్లా**

సందే : **గ్రేడు-I భాషా పండితులు 50 సం॥ వయస్సు దాటినవారికి 16 సం॥ స్కేలు కోసం డిపార్టుమెంటల్ పరీక్షల నుండి మినహాయింపు వున్నదా?**

సమా : ఉన్నది. ఈమధ్య డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ హైదరాబాద్ వారు ఈ మినహాయింపు కేవలం ప్రమోషన్‌కు మాత్రమే వర్తించునని, 16/24 సం॥ల సర్వీసు స్కేలు పొందటానికి కాదని అభ్యంతరం తెలిపారు. దీనిపై ఎస్.టి.యు. ప్రాతినిధ్యం చేసింది. గత సమ్మె సందర్భంగా ఒప్పందం కుదిరింది. ఉత్తర్వులు రావాల్సి వుంది.

**శ్రీ ఎం. శర్మ, కర్నూలు**

సందే : **(అ) ఉపాధ్యాయులపై కక్ష సాధించే చర్యలలో భాగంగా హెచ్.ఎం./ఎం.ఇ.ఒ.లు ఉపాధ్యాయుల ఎస్.ఆర్.లలో 'Bad Conduct' అని వ్రాయడానికి వున్నదా?**

సమా : లేదు. ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకొనే అధికారం కేవలం డి.ఇ.ఒ.గారికే వుంది. క్రమశిక్షణ చర్యలలో భాగంగా ఉద్యోగిపై విధించే శిక్షలలో 'Bad Conduct' అనేది ఎక్కడాలేదు.

**(ఆ) ఉపాధ్యాయులు పైచదువులు (లేదా) ఐ.టీ. పరీక్షల సన్నద్ధంకై నిబంధనల ప్రకారం ఎటువంటి సెలవులు ఖాతాలో నిలువలో లేకపోతే ఎటువంటి లీవ్ పెట్టుకోవాలి? జీతనష్టం సెలవులపై వెళితే భవిష్యత్తులో ఎటువంటి నష్టాలు వుంటాయి. ఉదా : ప్రమోషన్ వగైరా.**

సమా : EOL |Extra Ordinary Leave| అనగా జీతనష్టంపై సెలవు పెట్టుకోవాలి. ఈ సెలవు వాడుకొనడం వలన సెలవు పెట్టినన్ని రోజులు ఇంక్రిమెంటు, 8/16 స్కేళ్ళు తీసికొనే తేదీలు వాయిదా పడతాయి. 'సీనియారిటీ'కి ఎట్టి ఇబ్బందులు వుండవు. అదే విధంగా 36 నెలల వరకు ఇటువంటి సెలవు పెన్షన్ కోసం లెక్కించబడుతుంది.

**శ్రీమతి కె. లక్ష్మి, కోడుమూరు**

సందే : **నేను జనవరి 2002లో ఎస్.జి.టి.గా విధుల్లో చేరాను. ప్రస్తుతం APPSC వారు నిర్వహించే జె.ఎల్. ఐ.టి. పరీక్షకు దరఖాస్తు చేశాను. ఒకవేళ ఎంపికై, విధుల్లో చేరితే నాకు కొత్త పెన్షన్ నిబంధనలు వర్తిస్తాయా, పాత పెన్షన్ నిబంధనలా?**

సమా : ప్రభుత్వ మెమో నెం. 21944/379/A2 Pen.1/2005 ఆర్థిక శాఖ తేది 26-9-2005 ప్రకారం మీకు పాత పెన్షన్ నిబంధనలు వర్తిస్తాయి.

సందే : **సరెండరు లీవ్ ఎన్క్యాష్‌మెంటు చేసుకొనేటప్పుడు సి.సి.ఎ. మరియు ఐ.ఆర్. లెక్కించుకోవచ్చునా?**

సమా : సి.సి.ఎ. లెక్కించుకోవచ్చును. [Govt. Cir.Memo. 64861, Dt. 14-7-1972]. అయితే ఐ.ఆర్. లెక్కించుకోవడానికి లేదు (జి.ఒ. ఎం.ఎస్.నెం. 303, తేది 15-10-2008లోని పేరా 2(O). **గమనిక:** గతంలో పొరపాటున 'లెక్కించుకోవచ్చునని' అచ్చయింది.

సందే : **అన్‌ట్రైన్డ్ ఎస్.టి. ఉపాధ్యాయులు రెండు సం॥ల సర్వీసు పూర్తి కాగానే పే స్కేలులో మినిమమ్ ఇచ్చారు. ఆ కాలానికి డి.ఎ. మరియు హెచ్.ఆర్.ఎ. కూడా తీసుకొన్నాం. ఇప్పుడు 'పే' మాత్రమే తీసికోవాలని డి.ఎ., హెచ్.ఆర్.ఎ. లెక్కించుకోవాలని ఆడిట్ అధికారులు 'రికవరీ పెట్టాలంటు'న్నారు. ఇది సరియేనా?**

సమా : కాదు. పాఠశాల విద్యా సంచాలకుల వారి ఉత్తర్వులు RC.No. 628/VE-2/2003, Dt. 27-6-2003లో ఇలా వుంది.

"After completion of 2 years they should get minimum of the scale of the post in which they were appointed till they acquire training qualifications"

దాని అర్థం శిక్షితులయ్యేవరకు స్కేలు మినిమం ఇవ్వాలని ఆ తరువాతనే ఇంక్రిమెంట్లు ఇవ్వాలని వారి ఉద్దేశం. పై ఉత్తర్వులో 'Minimum Pay as consolidated Pay' అన్న మాట ఎక్కడా లేదు. ప్రభుత్వంలోని ఇతర శాఖల్లో కనిష్ఠ వేతనం తీసుకొనేచోట్ల కూడా డి.ఎ. మరియు హెచ్.ఆర్.ఎ. లెక్కించుకొంటున్నారు. అందుచేత రికవరీ కట్టమనడం తప్పు.

**శ్రీ అతావుర్ రహ్మాన్, కర్నూలు**

సందే : **10-4-2002 నాడు అప్రెంటిస్ ఎస్.జి.టి.గా నియమింపబడిన ఉపాధ్యాయురాలు ఇటీవల జి.ఒ. 2, విద్య తేది 5-1-2009 ప్రకారం నోషనల్ ఇంక్రిమెంట్లు లెక్కించుకోవాలి. నోషనల్ ఇంక్రిమెంట్లు అంటే ఏమిటి?**

సమా : ఈ ఉపాధ్యాయురాలి వేతన స్థిరీకరణ ఇలా వుంటుంది :

10-4-2002 - రూ. 3750/-
1-4-2003 - రూ. 3850/-
1-7-2003 - రూ. 5750/-
1-4-2004 - రూ. 5895/-

అదే విధంగా ముందుకు కొనసాగుతుంది. నోషనల్ అంటే వేతన స్థిరీకరణ చేసికోవాలి కాని ఆర్థిక లాభం 1-4-2009 నుండి మంజూరవుతుంది.

సందే : **వికలాంగులకు, ఎస్.సి./ఎస్.టి. వారికి డిపార్టుమెంటల్ పరీక్షల ఉత్తీర్ణత నుండి మినహాయింపు వున్నదా?**

సమా : అటువంటి మినహాయింపు ఏదీ లేదు.

www.stuap.org

# సందేహాలు - సమాధానాలు

**నిర్వహణ : శ్రీ సి. రమేష్** email: vaniramesh@stuap.org

**శ్రీ ఎన్. విజయభాస్కర్, మల్దకల్**

**సందే : నేను 1991లో ఎస్.ఓ.పార్ట్-1 పరీక్ష మరియు డి.ఐ. పరీక్ష ఉత్తీర్ణత పొందాను. నా వయసు 43 సం॥లు. స్కూల్ అసిస్టెంట్ నుండి హెచ్.ఎం./ఎం.ఇ.ఓ. ప్రమోషన్ పొందడానికి 'ఇ.ఓ.' మరియు 'జి.ఓ.' పరీక్షలు పాస్ కావలెనా? మినహాయింపు వుందా?**

**సమా :** లేదు. మీరు ఇ.ఓ. మరియు జి.ఓ. పరీక్షలు ఉత్తీర్ణత పొందాల్సిందే. నేరుగా స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికైన వారు 45 సం॥లు పూర్తిచేస్తే, ఎస్.జి. కేడర్ నుండి ప్రమోట్ అయినవారు 50 సం॥ల వయస్సు పూర్తిచేస్తే పై రెండు పరీక్షల నుండి మినహాయింపు వుంది. 1998 తరువాత పి.ఆర్. మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులకు డి.ఐ. పరీక్ష నుండి ఉపయోగం లేదు. ఇకపోతే మీరు ఎస్.ఓ. పార్ట్-2 పూర్తిచేస్తే ఇ.ఓ. పరీక్ష పాస్‌కానవసరం లేదు. ఎందుకంటే ఎస్.ఓ. పార్ట్-1 మరియు పార్ట్-2లు రెండు పాస్ అయితే ఇ.ఓ. పరీక్ష పాస్ అయినట్లే.

**శ్రీమతి జి. సుమలత, గట్టు మండలం**

**సందే : నేను డి.ఎస్.సి. 2002లో ఎస్.జి.టి.గా ఎంపిక కాబడి 17-10-2002 నాడు విధుల్లో చేరాను. తరువాత డి.ఎస్.సి. 2003 ఎస్.ఎ. (ఇంగ్లీషు)గా ఎంపిక కాబడి 29-12-2005 విధుల్లో చేరాను. నాకు ఏ పెన్షన్ నిబంధనలు వర్తిస్తాయి. ఎస్.జి. మరియు ఎస్.ఎ. సర్వీసులు కలపబడతాయా?**

**సమా :** అప్రెంటీస్ సర్వీసు ప్రొబేషనరి కాలానికి లెక్కింపబడుతుంది. (జి.ఓ.ఎం.ఎస్. నెం. 221 విద్య, తేది 16-7-94). అలాగే ఇటీవల జి.ఓ. 2 విద్య, తేది 5-1-2009 ప్రకారం అప్రెంటీస్ కాలానికి 2 నోషనల్ ఇంక్రిమెంట్లు కూడా మంజూరు చేశారు. అందుచేత సదరు సర్వీసు 'ఇంక్రిమెంటల్ సర్వీసు'గా పరిగణింపబడింది. అందుచేత మీ పెన్షనబుల్ సర్వీసు 17-10-2002 నుండి ప్రారంభమైనట్లయింది. ఆ తేదీ నాటికి ఎ.పి. రివైజ్డ్ పెన్షన్ రూల్స్ 1980 అమలులో వున్నాయి. అందుచేత మీకు పాత పెన్షన్ నిబంధనలే వర్తిస్తాయి. పాత పెన్షన్ నిబంధనలు వర్తించువారు 9/2004 తర్వాత క్రొత్త పోస్టులకు ఎంపికైనప్పటికీ వారికి పాత పెన్షన్ నిబంధనలే వర్తిస్తాయని ప్రభుత్వం మెమో నెం. 21944/379/A2/Pen.I/2005, dt. 26-9-05లో వివరణ ఇచ్చింది.

**శ్రీ కె. సునీల్, కోయిలకుంట్ల**

**సందే :** Leave on Private Affairs & Leave on Medical Grounds **ఈ రెండిటిలో ఏ లీవ్ వాడుకుంటే సర్వీసు చివరలో ఇబ్బంది లేకుండా వుంటుంది?**

**సమా :** జీత నష్టంపై వాడుకోనంతవరకు ఈ రెండు ఒకటే. ఎటువంటి ఇబ్బంది వుండదు. అయితే జీతనష్టంపై వాడుకొన్న సందర్భంలో మాత్రం, వైద్య కారణాలపై వాడుకొన్న జీతనష్టం సెలవు ఎంత కాలమైనా పెన్షన్ కోసం లెక్కించబడుతుంది. అదే వ్యక్తిగత కారణాలపై తీసుకొంటే సదరు జీతనష్టపు సెలవు, సర్వీసులో 36 నెలల వరకు పెన్షన్ కోసం లెక్కించబడుతుంది.

**శ్రీ వై. లక్ష్మీనారాయణరెడ్డి, తంబళ్ళపల్లి, చిత్తూరు జిల్లా**

**సందే : 2004 సం॥లో 4 నెలలపాటు తన** Maternity Leave**ను** Loss of Pay Leave**గా చూపడం వలన వార్షిక ఇంక్రిమెంటు వాయిదా పడిందని, ఆ మేరకు పి.ఆర్.సి. 2005లో కూడా తక్కువ వేతనం స్థిరీకరించబడిందని ఒక ఉపాధ్యాయిని ఆవేదన వ్యక్తం చేస్తున్నది. ఇప్పుడు సరిచేయడానికి వీలున్నదా?**

**సమా :** లాస్ ఆఫ్ పే, 6 నెలల వరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి అనుమతి పొందాలి. ప్రత్యేక సందర్భంలో మాత్రమే పర్మిషన్ ఇస్తారు.

**శ్రీ డి.కె. సాహెబ్, రాజుపాళెం, కడప**

**సందే : డి.ఎస్.సి. 1998లో ఎస్.జి.టి.గా నియామకం పొందిన నేను ఎ.పి.పి.ఎస్.సి. వారి జె.ఎల్. పోటీ పరీక్షకు ప్రిపేర్ అవుతున్నాను. ఒకవేళ ఎంపికైతే నా 10 సం॥ ఎస్.జి.టి. సర్వీసు ఎందుకోసం ఉపయోగపడుతుంది? పెన్షన్ మాటేమిటి?**

**సమా :** మీరు 1998 నుండి పెన్షనబుల్ సర్వీసు గల ఉద్యోగంలో పని చేస్తుండడం వలన మీరు జె.ఎల్. పోస్టుకు ఎంపికైతే మీకు పాత పెన్షన్ నిబంధనలు వర్తిస్తాయి. F.R. 22a(iv) ప్రకారం ప్రస్తుతం మీరు తీసుకుంటున్న వేతనానికి రక్షణ వుంటుంది.

**శ్రీ ఎం. మహేష్, నంద్యాల, కర్నూలు**

**సందే : (అ) వ్యక్తిగత కారణాలతో అర్ధ వేతన సెలవు వాడుకొని విధుల్లో చేరేటప్పుడు ఎవరి అనుమతి తీసికోవాలి? ఫిట్‌నెస్ లాంటి సర్టిఫికెటు ఇవ్వాలా?**

**సమా :** జి.ఓ. 58 తేది 24-4-08 ప్రకారం సెలవు 4 నెలల కాలం మించనంతవరకు ఉన్నత పాఠశాల హెచ్.ఎం., 6 నెలల వరకు అయితే డిప్యూటీ డి.ఇ.ఓ. విధుల్లో చేరడానికి అనుమతించవచ్చును. ఈ సెలవుకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ అవసరం లేదు.

**సందే : (ఆ) సెలవుపై వెళ్ళిన వారు విధుల్లో చేరవలసిన రోజు హఠాత్తుగా సెలవుగా ప్రకటించబడితే ఆ ఉపాధ్యాయుని సెలవు ఆ రోజుకు కూడా పొడిగింపబడుతుందా?**

**సమా :** మీరు చేరబోయే రోజు ప్రభుత్వం ప్రకటించిన గెజిట్ హాలిడే అయితే ఆ రోజు మీ సెలవుకు 'Suffix' చేసుకొనవచ్చును. Local/Optional holiday అయితే మాత్రం ఆ రోజు కూడా 'లీవ్'గానే పరిగణింపబడుతుంది.

**సందే : (ఇ) అర్ధ వేతన సెలవుపై డి.ఎ., ఇంటి అద్దె అలవెన్సు ఏ విధంగా లెక్కిస్తారు?**

**సమా :** అర్ధ వేతనంపై డి.ఎ. కూడా సగానికే లెక్కించబడుతుంది. అయితే 4 నెలల కాలం వరకు మీకు పూర్తి హెచ్.ఆర్.ఎ. ఇవ్వాలి. ఆ తరువాత హెచ్.ఆర్.ఎ. మాత్రం వుండదు.

**సందే : (ఈ) మెడికల్ సెలవు మీద వెళ్ళి తిరిగి వచ్చి విధుల్లో చేరిన తరువాత పనిచేసిన కాలానికి జీతభత్యాలను మెడికల్ సెలవు మంజూరైన తర్వాతనే చెయ్యాలా?**

**సమా :** అవసరం లేదు. మెడికల్ లీవ్ కాలం ప్రక్కన పెట్టి మిగిలిన డ్యూటీ కాలానికి జీతం బిల్లు చేసి, చెల్లించాలి.

**శ్రీ ఎస్‌కె.కె. వలి, నకిరేకల్లు, గుంటూరు జిల్లా**

**సందే : (అ) ఒక ఉపాధ్యాయుడు 1995లో ఎస్.జి.టి.గా విధుల్లో చేరి 2008 సెప్టెంబరులో చనిపోయాడు. అతడు జి.ఐ.ఎస్.కు రూ. 30/-, ఎ.పి.జి.ఎల్.ఐ.ఎస్.కురూ. 250/- చొప్పున చెల్లిస్తూ వుండేవాడు. అతని భార్య ఎంప్లాయి. ఇద్దరు చిన్న పిల్లలు. ఆ కుటుంబానికి వచ్చే బెనిఫిట్స్ ఏవేవి?**

**సమా :** చివరి వేతనంలో సగం కుటుంబ పెన్షన్‌గానూ, చివరి వేతనానికి 9 రెట్లు గ్రాట్యూటీగానూ, జి.ఐ.ఎస్. క్రింద రూ. 30,000 మరియు ఆపైన సేవింగ్స్ ఫండ్‌తో కలుపుకొని వడ్డీ, ఇంకా ఎ.పి.జి.ఎల్.ఐ.ఎస్. బాండ్‌పై వున్న మొత్తం + బోనస్, ఇవి ఆ కుటుంబానికి వచ్చే బెనిఫిట్స్. ఉద్యోగి భార్య ఉద్యోగిని కనుక ఆ కుటుంబంలో మరొకరికి కంపాషినేట్ పథకం క్రింద ఉద్యోగం లభించదు.

సందే : (ఆ) మరొక ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు తీసుకొంటూ చనిపోయాడు. ఆ కుటుంబానికి సర్వీసులో మరణించిన వారికి ఇచ్చే ప్రత్యేక సహాయము వర్తిస్తుందా?

సమా : విధి నిర్వహణ రీత్యా ప్రమాదవశాత్తు మరణించిన వారికి మాత్రమే రూ. 1 లక్ష ఎక్స్‌గ్రేషియా మంజూరు చేస్తారు. మీరు వ్రాసిన సంఘటన సదరు నిర్వచనంలోనికి రాదు. అందుచేత ఎటువంటి ప్రత్యేక సహాయము వర్తించదు.

**శ్రీ నరసింహారావు, నంద్యాల**

సందే : ఒక ఉద్యోగిని తనతోపాటు నివసిస్తున్న తన అత్త మామలకు చేయించిన వైద్య చికిత్సకు అయిన ఖర్చుకు మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం వుందా?

సమా : ఈ విషయంలో పురుష, మహిళా ఉద్యోగులకు తేడా లేదు. అత్త మామలు 'కుటుంబం' నిర్వచనంలోనికి రారు. అందుచేత వారు తనపై ఆధారపడి వున్నప్పటికీ మెడికల్ రీయింబర్స్‌మెంట్ అవకాశం లేదు.

**శ్రీ అరుణ్‌కుమార్ & శ్రీ ఎం.వై. బేగ్**
**ఎస్.జి.టి., రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా**

సందే : (అ) అప్రెంటీస్ ఉపాధ్యాయులకు తమ అప్రెంటీస్ కాలానికిగాను మంజూరైన అర్ధ వేతన సెలవులు 'అక్యుమలేట్' అవుతాయా?

సమా : అవును. ప్రభుత్వ ఉత్తర్వు 40, తేది 11-5-2006 ప్రకారం రెగ్యులర్ ఉపాధ్యాయులకు మాదిరిగానే అక్యుమలేట్ చేయబడతాయి.

సందే : (ఆ) వేసవి సెలవుల్లో 9 రోజులు శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు జి.ఓ. 114 తేదీ 28-4-2005 ప్రకారం ఎన్ని రోజుల సంపాదిత సెలవు నిలువ చేయబడుతుంది.

సమా : ఎఫ్.ఆర్. 82(బి) ప్రకారం 5 రోజుల అదనపు సంపాదిత సెలవులు మంజూరవుతాయి.

**శ్రీమతి ఎ. ఉష, ఎస్.ఎ. (బి.ఎస్.), బి.కొత్తకోట (మం), చిత్తూరు జిల్లా**

సందే : 3 రోజుల సి.ఎల్. వాడుకొన్న తరువాత 4వ రోజు నుండి 6 వారాల అబార్షన్ సెలవుపై వెళ్ళడం జరిగినది. పై 3 రోజులను ఏ విధంగా పరిగణించాలి.

సమా : సి.ఎల్.లను ఏ విధమైన 'లీవ్'తో జోడించడానికి లేదు. అందుచేత ఆ మూడు రోజుల కాలానికి అర్ధ వేతన సెలవును వైద్య కారణాలవల్ల గాని, వ్యక్తిగత కారణాలపైగాని పెట్టుకోవచ్చును. ఒకవేళ హెచ్.పి.ఎల్. నిల్వ లేకపోతే ఇ.ఎల్. లేదా ఇ.ఓ.ఎల్. పెట్టుకోవచ్చును.

**సి.హెచ్.బి. మేరి మౌనిక, మైలవరం, కడప జిల్లా**

సందే : నవంబరు 2002లో జరిగిన స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్‌లో 'బాటనీ' సబ్జెక్ట్ గ్రాడ్యుయేషన్ లేనందున 3 సం॥ల కాలంలోపల 'బాటనీ' పూర్తిచేసుకోమని షరతుతో కూడిన ప్రమోషన్ ఇచ్చారు. 2003 జూన్ 10 నాటికి సింగిల్ సబ్జెక్ట్ పాస్ అయినాను. నా సీనియారిటీ ఏ తేదీ నుండి లెక్కింపబడుతుంది. నవంబరు 2002 లేదా 10-6-2003?

సమా : 'సీనియారిటీ' కోసం రెగ్యులరైజేషన్ తేదీని ప్రాతిపదికగా తీసికొంటారు. అందుచేత స్కూల్ అసిస్టెంట్ కేడర్‌లో ఎప్పుడు రెగ్యులరైజ్ అయ్యారో అదే తేదీ నుండి మీ సీనియారిటీ లెక్కించబడుతుంది.

**శ్రీ కె. మధుసూధనరావు, జమ్మలమడుగు, కడప జిల్లా**

సందే : నేను 2002 డి.ఎస్.సి.లో స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికైన తరువాత జి.ఓ. మరియు ఇ.ఓ. పరీక్షలు పాస్ అయ్యాను. అలాగే ఇంటర్‌లో రెండవ భాషగా సంస్కృతం, మరియు డిగ్రీలో తెలుగు భాషగా చదివాను. నేను స్పెషల్ లాంగ్వేజి టెస్ట్ (తెలుగు హయ్యర్) డిపార్టుమెంటల్ పరీక్ష పాస్ కావాలా?

సమా : అవసరం లేదు. ఎస్.ఎ. నుండి తదుపరి పదోన్నతికి అవసరమైన ఇ.ఓ., జి.ఓ. టెస్టులు పాసై వున్నారు.

**శ్రీ డి. హుస్సేన్ సాహెబ్, కోయిలకుంట్ల**

సందే : నేను బి.ఎ., బి.ఇడి. చదివి 2000 సం॥లో ఎస్.జి.టి.గా చేరాను. హిందీలో విద్వాన్ చేశాను. హిందీ పండిట్ ట్రైనింగ్ పూర్తిచేస్తే నేను గ్రేడ్-1 హిందీ పండితుని ప్రమోషన్‌కు అర్హుడినేనా? అలాగే ఈ ట్రైనింగ్ పూర్తిచేయడానికి నేను ఏ 'లీవు' పెట్టుకోవాలి?

సమా : మీరు హిందీ పండిట్ ట్రైనింగ్ చేస్తే సదరు ప్రమోషన్‌కు అర్హులే. ట్రైనింగ్ కాలానికి అర్హత గల సెలవు ఏదైనా హెచ్.పి.ఎల్./ఇ.ఎల్./ఇ.ఓ.ఎల్. ఏదో ఒకటి లేదా అన్నీ కలిపి పెట్టుకోవాలి.

**శ్రీ శాంతమూర్తి, కోడుమూరు**

సందే : నేను బి.ఇడి.'ఇన్ సర్వీసు'లో చేశాను. దాదాపు రూ. 10,000/- ట్యూషన్ ఫీగా చెల్లించాను. ఆదాయం పన్ను గణనలో U/S 80C క్రింద దీనిని మినహాయించుకోవచ్చునా?

సమా : లేదు. ఆదాయం పన్ను చట్టంలోని సెక్షన్ 80సి క్రింద ఉద్యోగి తన పిల్లల చదువుపై చెల్లించిన ట్యూషన్ ఫీ మాత్రం మినహాయించుకోవచ్చును. ఇక్కడ 'సొంత చదువుకోసం' అనే ప్రస్తావన లేదు.

సందే : డిగ్రీ మరియు బి.ఇడి. వరకు ఎక్కడా తెలుగు మీడియంలో చదవలేదు. మొత్తం కన్నడ మీడియమే. 2 సం॥ల క్రితం 10వ తరగతి తెలుగు మీడియంలో ఆంధ్రప్రదేశ్‌లో పూర్తి చేశాను. నేను డి.ఎస్.సి. 2008కు అర్హుడినేనా?

సమా : ఒకసారి 10వ తరగతిలో చదివి, ఆపై ఉన్నత విద్య పూర్తిచేసిన తరువాత మరొకసారి 10వ తరగతి చదివితే సదరు సర్టిఫికెట్ చెల్లదని ఎస్.ఎస్.సి. బోర్డు ఒక ఉత్తర్వు విడుదల చేసినది. మీరు ఎస్.ఎస్.సి.ను ఒకటి కర్నాటకలోను, మరొకటి ఆంధ్రలో చదివారు. ఈ విషయంలో బోర్డు వారు క్లారిఫికేషన్ ఇవ్వాల్సిందే. వెంటనే వారిని సంప్రదించండి.

**ఆర్థిక కార్యదర్శి, మద్దికేర**

సందే : (అ) తనపై ఆధారపడ్డ తల్లి కంటి ఆపరేషన్ కోసం రూ. 20,000/- రెఫరల్ ఆసుపత్రిలో ఖర్చు చేసినాము. ఈ మొత్తం మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యం ప్రకారం చెల్లింపబడుతుందా?

సమా : జి.ఓ.ఎం.ఎస్. నెం. 74 ప్రకారం కేంద్ర ప్రభుత్వ ప్యాకెజి రేట్ల గరిష్ట పరిమితి మేరకు చెల్లింపబడుతుంది.

సందే : (ఆ) గుర్తింపు పొందని ప్రైవేటు ఆసుపత్రిలో భార్యకు ట్యూబెక్టమి ఆపరేషన్ చేయించితే రీయింబర్స్‌మెంట్ సౌకర్యం వుందా?

సమా : లేదు.

www.stuap.org

# సందేహాలు - సమాధానాలు

నిర్వహణ : శ్రీ సి. రమేష్, e.mail : ramesh1762@gmail.com.

**సి. నాగరాజు, ఆదోని**

**సందే : ఇటీవల సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయుల సర్వీసు పుస్తకాలలో ఆ విషయం వ్రాసి, 'లీవ్' మంజూరు చేసిన విషయాన్ని వ్రాయాలని మా మున్సిపాలిటిని తనిఖీ చేసిన లోకల్ ఫండు అధికారులు అంటున్నారు. ఇది అవసరమా?**

సమా : అవసరం లేదు. సమ్మె కాలం స్పెషల్ లీవ్‌గా పరిగణించినారు. ఈ 'లీవ్' ఏ సెలవు ఖాతాలోనూ తగ్గించరు. అలాగే సెలవు కాలాన్ని భవిష్యత్తులో 'Compensate' చెయ్యాల్సివుంటుంది. అందుచేత ఈ సెలవు విషయాన్ని సర్వీసు పుస్తకంలో నమోదు చెయ్యాల్సిన అవసరం లేదు.

**శ్రీ వై. వెంకటేశ్వరరెడ్డి, సి.బి. పల్లి, వరంగల్ జిల్లా**

**సందే : ది. 25-10-1998 రోజున ఎస్‌జిటిగా నియమించబడి సదరు అప్రెంటీస్ కాలంలో 56 రోజులు జీతనష్టం సెలవు వాడుకొన్నాను. రెగ్యులర్ స్కేలు ది. 25-12-2000 నాడు ఇవ్వడం జరిగింది. 8 సం॥ల స్కేలు ఎప్పటినుండి వస్తుంది.**

సమా : మీ 8 సం॥ల స్కేలు కూడా 56 రోజులు వాయిదా పడుతుంది. ఇంక్రిమెంటుకు లెక్కించబడని కాలం 8 సం॥ల స్కేలుకు కూడా లెక్కించబడదు. (G.O.Ms.No. 117 F&P Dt. 25-5-1981.

**శ్రీ టి. శ్రీనివాసులు, హాలహర్వి**

**సందే : ది. 25-11-2005 నాడు అప్రంటీస్ ఎస్‌జిటిగా నియమించబడి 2 సం॥ల తరువాత రెగ్యులర్ స్కేలు తీసుకొన్న ఉపాధ్యాయుడి మొదట వార్షిక ఇంక్రిమెంటు ది. 25-11-2008 నాడు వస్తుందని, నెల మొదట తేదీకి రాదని మా అధికారులు అంటున్నారు. సరియేనా?**

సమా : కాదు. మొదట ఇంక్రిమెంటు కూడా 12 నెలల కాలం ముగియక ముందే ఇవ్వాలని స్పష్టమైన ఉత్తర్వులు వున్నాయి. (ప్రభుత్వ మెమో 49643 -A/2111-FR-74-1, Dt. 6-10-1974) G.O.Ms.No. 133 F&P Dt. 13-5-1974 ప్రకారం నెలమధ్యలో ఇంక్రిమెంటు తేదీ వుండే ప్రశ్నేలేదు. అందరి ఇంక్రిమెంట్లు ఆయా నెలల మొదటి తేదీలుగానే వుంటాయి/వుండాలి.

**శ్రీ ఎండి.ఎ. హక్, అయ్యవారిపల్లె, మహబూబ్‌నగర్ జిల్లా**

**సందే : అ) నేను స్కూల్ అసిస్టెంట్ (సోషల్)గా 2000 సంవత్సరం నుండి పనిచేస్తున్నాను. నేను ఎస్.ఎస్.సి.లో తెలుగు మీడియం, ఇంటర్ (బై.పి.సి) ఇంగ్లీషు మీడియం, సెకండ్ లాంగ్వేజీగా హిందీతోనూ, డిగ్రీలో బి.కాం. ఇంగ్లీషు మీడియం, సెకండ్ లాంగ్వేజీగా పర్షియన్‌గానూ చదివాను. తదుపరి ప్రమోషన్ కోసం ఏయే డిపార్టుమెంటల్ పరీక్షలు పాస్ కావాలి.**

సమా : స్కూల్ అసిస్టెంట్లు తమ తదుపరి ప్రమోషన్ కోసం క్రింది శాఖాపరమైన పరీక్షలు పాస్ కావాలి.

1. Gazetted Officers in Edn., Dept. పరీక్ష.
2. Accounts Test for executive officers.
3. Special Language Test for Officers of Edn. Dept. in Telugu in Higher standard.
4. Special Language Test for Officers of Edn. Dept. in Hindi/Urdu of Lower Standard.

గమనిక : 1 : ఇంటర్ మరియు ఆపై కోర్సులలో తెలుగుభాషగా చదివిన వారు వరుస సంఖ్య : 3వ పరీక్ష పాస్ కానవసరం లేదు. మీరు అలా పాస్ కాలేదు కాబట్టి ఈ పరీక్ష పాస్ కావాలి.

గమనిక : 2 : 10వ తరగతిలో లేదా ఆపైన కోర్సులలో హిందీ/ఉర్దూలలో ఏదో ఒక దానికి ఒక భాషగా చదివిన వారు వరుస సంఖ్య : 4 పరీక్ష పాస్ కానవసరం లేదు (మీ విషయంలో ఈ పరీక్ష అవసరం లేదు).

గమనిక : 3 : 45 సం॥ల వయస్సు పూర్తి చేసినవారు సర్వీసులో ఒక ప్రమోషన్ కూడా తీసుకొనకుండా వుంటే పై 4 పరీక్షలు పాస్ కానవసరం లేదు.

గమనిక : 4: 50 సం॥ల వయస్సు పూర్తిచేసిన వారు ఎటువంటి శాఖాపరమైన పరీక్ష పాస్ కానవసరం లేదు.

**ఆ) Visually handicapped (40%) వున్న వారికి శాఖాపరమైన పరీక్షల ఉత్తీర్ణత నుండి మినహాయింపు వున్నదా?**

సమా : లేదు.

**శ్రీ లక్ష్మీనారాయణ, ఖమ్మం**

**సందే : 18 సం॥ల సర్వీసు పూర్తి చేసిన ఒక ఉపాధ్యాయిని విదేశాల్లో వున్న తన కూతురుకు సహాయపడేందుకు కనీసం 6 నెలలు పాటు సెలవు పెట్టుకోవాలని వుంది. విదేశాలకు వెళ్ళేందుకు మెడికల్ లీవు పెట్టవచ్చునా? అందే విధంగా ఈవిడ వాలంటరి రిటైర్‌మెంటు తీసుకొనవచ్చునా?**

సమా : విదేశాలకు వెళ్ళేందుకు మెడికల్ లీవ్ పెట్టుకోరాదు. HalfPay Leave/Earned Leave/EOL లలో ఏదో ఒకటి పెట్టుకోవాలి. ఇంతవరకు వాడుకొనకుండా వుంటే, వీరి HPL ఖాతాలో 360 సెలవులు వుంటాయి. HPL on private affairs పై విదేశాలకు వెళ్ళేందుకు సెలవు దరఖాస్తు చేసుకోమనండి. ఒకవేళ తగినన్ని HPL లు నిలువలో లేకపోతే మిగిలినవి EOL గా పెట్టుకోమనండి.

వాలంటరి రిటైర్‌మెంట్ కోసం కనీసం 20 సం॥ల సర్వీసు పూర్తిచేసి వుండాలి. తక్కువ సర్వీసు వున్నవారి దరఖాస్తులు తిరస్కరించబడతాయి. A.P. Revised pension rules, 1980 లోని రూల్ 43 (1).

**సందే : ఒక ఉద్యోగికి జనవరిలో ఇంక్రిమెంటు వున్నది. అదే నెలలో ప్రమోషన్ వచ్చినది. వీరు అప్పుడే 8 సం॥ల స్కేలు తీసుకొన్నారు. వీరి F.R. 22(B) ప్రకారం రెండు ఇంక్రిమెంట్లు వస్తాయా?**

సమా : అవును. వస్తాయి. జనవరి 1వ తేదీ వార్షిక ఇంక్రిమెంటు తీసుకొని, ఆ తరువాత ప్రమోషన్ పోస్టులో చేరిన తేదీనాడు F.R. 22 B ప్రకారం ఆప్షన్ ఇచ్చుకొని రెండు ఇంక్రిమెంట్లతో వేతన స్థిరీకరణ చేసుకోమనండి. అదే విధంగా భవిష్యత్తులో కూడా జనవరి 1వ తేదీ ఇంక్రిమెంటుగా కొనసాగుతుంది.

**సందే : బి.కాం. బిఇడి అర్హతతో ఎస్.జి.టి.గా చేరిన నేను ఎం.ఎ. తెలుగు చదివాను. బి.ఇడి తెలుగు మెథడాలజి అప్పటికే వుంది. నేను స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) అనగా గ్రేడ్-I తెలుగు పండితుని పోస్టుకు అర్హుడినేనా?**

సమా : అవును. ఎం.ఎ., తెలుగు మరియు బి.ఇడి తెలుగు మెథడాలజి అర్హతలుంటే స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) ప్రమోషన్ ఇస్తారు.

**సందే : కంపాషనేట్ పథకం క్రింద ఎస్.జి.టి. ఉపాధ్యాయుని పోస్టు ఇచ్చారు. ఆ కాలంలో అప్రెంటీస్ పథకం అమలులో వున్నందు వలన ముందుగా రెండు సంవత్సరములు అప్రెంటీస్‌గా పని చెయ్యాల్సివుందని ఆకాలంలో ఎక్కువ చెల్లించిన మొత్తం రికవరి కట్టాల్సివుందని ఇప్పుడంటున్నారు. వాస్తవ పరిస్థితి ఏమిటి?**

సమా : సర్వీసులో మరణించిన ఉద్యోగి కుటుంబం 'distress' కు లోనుకాకూడదని కంపాషనేట్ పథకం క్రింద ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. ఇది సాధారణ 'ఎంపిక పద్ధతి'కి భిన్నంగా ఉద్యోగం ఇచ్చే పద్ధతి. మీ ఉద్యోగం ఇచ్చేటప్పుడు రెండు సం॥లు అప్రెంటీస్‌గా పనిచెయ్యాలన్న ప్రభుత్వ ఉత్తర్వు ఏదీ అమలులో లేదు. అందుచేత మీకు 'రికవరి' వచ్చే ప్రశ్నేలేదు.

**శ్రీ రాజు, నల్గొండ**

**సందే : 2002 జనవరిలో అప్రెంటీస్ ఎస్‌జిటిగా ఉద్యోగంలో చేరినా ఉపాధ్యాయుడు ఇప్పుడు క్రొత్త డిఎస్‌సిలో దరఖాస్తు చేసి స్కూల్ అసిస్టెంటుగా ఎంపికైతే ఏ పెన్షన్ నిబంధనలు అమలవుతాయి.**

సమా : పాత పెన్షన్ నిబంధనలు అర్హత వున్న ఉద్యోగులు క్రొత్తగా DSC/ APPSC లో ఇతర పోస్టులకు ఎంపికై చేరితే వారికి పాత పెన్షన్ నిబంధనలు అమలవుతాయని స్పష్టమైన ఉత్తర్వులున్నాయి. (ప్రభుత్వ మెమో నెం. 21944/379/A2/Pen.I/2005 ఆర్థికశాఖ, తేది: 26-9-2005).

**శ్రీమతి వై. వల్లీకుమారి, రిటైర్డ్ టీచర్, నూజివీడు**

**సందే : నా కుమార్తె 1994లో జూనియర్ అసిస్టెంట్‌గా మండల ఆఫీసులో చేరినది. 1999లో రుమాటాయిడ్ ఆర్థ్రైటిస్ వచ్చి శరీరంలో ఎముకలు, కీళ్ళు దెబ్బతిన్నవి. జిల్లా మెడికల్ బోర్డు వారు 60% అంగవైకల్యం వున్నట్లుగా ది. 5-7-2002నాడు సర్టిఫికేట్ ఇచ్చారు. ది. 24-11-2008 నాడు PHC అలవెన్సు కోసం దరఖాస్తు చేసుకొన్నది. ఎప్పటినుండి బకాయిలు వస్తాయి.**

సమా : G.O.Ms.No. 169 F&P, తేది: 26-4-84 ప్రకారం మీరు కార్యాలయానికి మెడికల్ సర్టిఫికెట్ సమర్పించినప్పటి నుండి బకాయిలు చెల్లింపబడతాయి.

గమనిక :

1. ఈ శీర్షికకు సందేహాలు వ్రాసేవారు సి. రమేష్, ఇంటి నెం. 78/ 4-19-15 న్యూకృష్ణానగర్, కర్నూలు-518002కు వ్రాయాలి.
2. వెంటనే సమాధానం కావాల్సిన వారు ramesh1762@gmail.com నకు ఇ.మెయిల్ పంపండి.
3. మీ చందాను స్పష్టంగా వ్రాయండి.

www.stuap.org